క్లుప్తంగా

పనులను త్వరగా పూర్తి చేయాలి



ధర్పల్లి: అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో బాలకృష్ణ ఆదేశించారు. మండలంలోని హొన్నాజీపేట్, వాడి, గోవింద్‌పల్లి, నడ్మి తండాల్లోగల ప్రభుత్వ పాఠశాలలను ఆయన సోమవారం సందర్శించారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన పనుల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. పీఆర్ ఏఈ కల్పన, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆదర్శ బడి పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని న్యావనంది ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద అభివృద్ధి పనులు సోమవారం ప్రారంభించారు. ఉన్నత పాఠశాలకు రూ.లక్ష ముప్పై వేలు, ప్రాథమిక పాఠశాలకు రూ.రెండు లక్షల ముప్పై వేల నిధులు మంజూరయ్యాయి. పంచాయతీరాజ్ ఏఈ హైమద్ హుస్సేన్ పాఠశాలలో చేపట్టాల్సిన పనుల గురించి వివరించారు. ఉమ్మాజీ నరేష్, వీడీసీ చైర్మన్ రమేష్‌రెడ్డి, మామిడికింది నరేందర్, మహిపాల్, వీడీసీ సభ్యులు ప్రవీణ్, నరేందర్ పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం



సిరికొండ: మండలంలోని లొంక రామలింగేశ్వరస్వామి ఆలయానికి గడ్కోల్‌కు చెందిన ఎలాల రాంచందర్‌రెడ్డి రూ.50,116 విరాళం ప్రకటించారు. ఈ మేరకు సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు దాత తల్లిదండ్రులు నగదును అందజేశారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. సంతోష్, భూపతిరాజ్, ప్రకాష్, దాసు, సాంబయ్య, పూజారి, నారాయణ, లింబాద్రి పాల్గొన్నారు.

జీలుగ విత్తనాల పంపిణీ

సిరికొండ: మండలంలోని తూంపల్లి సొసైటీలో రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలను సోమవారం పంపిణీ చేశారు. 30 కిలోల సంచి రూ.1116కు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏఈవోలు శ్రీకాంత్, శివాని, సీఈవో దేవిలాల్, మాజీ సర్పంచ్ దేవరాజు, సిబ్బంది నరేష్, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ధర్పల్లి: మండల ఇన్‌చార్జి వ్యవసాయ శాఖ అధికారిగా వెంకటేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏవోగా పని చేసిన ప్రవీణ్ ఇటీవల మృతిచెందాడు. దీంతో సిరికొండ ఏవో వెంకటేష్‌కు ధర్పల్లి ఏవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డీఏవో వాజిద్ హుస్సేన్ ఉత్తర్వులు జారీ చేశారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకొని సాధించాలి



మోపాల్: విద్యార్థులు చిన్నతనంలోనే లక్ష్యాలు నిర్దేశించుకోవాలని, లక్ష్యాన్ని సాధించడం కోసం అహర్నిశలు కష్టపడాలని కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పెంటం దత్తాద్రి సూచించారు. నగరంలోని బస్వా గార్డెన్‌లో సోమవారం పదోతరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన పద్మశాలీ విద్యార్థులను కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. 8.8 జీపీఏ సాధించిన ముదక్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బోడ వైష్ణవిని సత్కరించారు. కమిటీ ప్రతినిధులు సత్యపాల్, రవి, సురేందర్, నచ్చితానంద్, రాంచందర్, గంగరాజు, బోడ మహేందర్ పాల్గొన్నారు.

దివ్యాంగుడికి చేయూత

నిజామాబాద్‌నాగారం: మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు సీహెచ్ జ్ఞానేశ్వర్‌కు సోమవారం ప్రవాస భారతీయుల స్వచ్ఛంద సేవా సంస్థ 'హోప్ ఫర్ స్పందన' చేయూతను అందించారు. సంస్థ ఆధ్వర్యంలో అతడికి స్వయం ఉపాధి కోసం కిరాణ దుకాణాన్ని పెట్టించారు. ఇందుకు నార్త్ అమెరికా తెలుగుసంఘం(ఎన్ఏటీఎస్) వారు ఆర్థిక సాయం అందించారు. సంఘం అధ్యక్షుడు బాపయ్య చౌదరి ఈ కిరాణా షాప్‌ను ప్రారంభించారు. సంస్థ ఉపాధ్యక్షుడు లక్ష్మీనరసింహం కోట, సమన్వయకర్త రఘు ఆరికపూడి, సభ్యులు దయ్యాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఖిల్లా గ్రామానికి చెందిన బీజేపీ నేత చిలుకమారి సంతోష్‌కుమార్ మృతి చెందగా సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. అర్బన్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటరమణ, పార్టీ శ్రేణులు హాజరై, సంతోష్ మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

శివారు ప్రాంతం.. సమస్యలతో సతమతం

అధ్వానంగా రోడ్లు

- అపరిశుభ్రంగా పరిసరాలు
- ఇదీ గంగస్థాన్, ముబారక్‌నగర్, మారుతి నగర్‌ల దుస్థితి
- ఇబ్బందుల్లో ప్రజలు



మారుతినగర్‌లోని డ్రెయినేజీల వద్ద ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

నిజామాబాద్ రూరల్: నగర శివారు ప్రాంతాలైన గంగాస్థాన్ ఫేస్–1, ఫేస్–2, మారుతినగర్, మూబారక్ నగర్‌లలో నెలకొన్న సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఆయా కాలనీల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. అలాగే డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు. పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.

ఇదీ పరిస్థితి..

నగర శివారు ప్రాంతాల్లో పారిశుధ్యం పడకేసింది. ఆ ప్రాంతాల్లో ఉన్న డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా మారాయి. అంతర్గత రోడ్లు మొత్తం కంకర తేలడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. బైపాస్ సమీపంలోని డ్రెయినేజీల్లో వ్యర్థాలు పేరుకుపోయి, మురుగు పోవడంలేదు. దీంతో పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. అలాగే దోమలు విజృంభనతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. రోడ్లకు ఇరువైపులా విరిగిన చెట్లతోపాటు, స్థానికంగా శుభ్రం చేసిన చెత్తను అక్కడే ఉంచడంతో వ్యర్థాలు పేరుకుపోయాయి. పారిశుధ్య కార్మికులు ఆయా ప్రాంతాల్లో చెత్తను తొలగించకపోవడంతో కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని అధికారులు..

ప్రజలు ఇంటి పన్నులు చెల్లిస్తున్నా ఆయా ప్రాంతాల అభివృద్ధిపై స్థానికంగా ఉండే కార్పొరేటర్లు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్యలతో ప్రజలు సతమతమవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, పాలకులు స్పందించి ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అభివృద్ధి కోసం కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పారిశుధ్యంపై శ్రద్ధ చూపాలి..

నగరంలోని శివారు ప్రాంతాల్లో పారిశుధ్యం అధికారులు శ్రద్ధ చూపాలి. ముఖ్యంగా బైపాస్ రోడ్డు వెంబడి ఉన్న డ్రెయినేజీలో చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు అలాగే నిలిచిపోయింది. అదేవిధంగా గంగాస్థాన్ ఫేస్–1, 2, మారుతినగర్, ముబారక్‌నగర్, గూపన్‌పల్లి గ్రామాల్లో పరిసరాలు అధ్వానంగా మారాయి. అధికారులు పట్టించుకొని సమస్యలను పరిష్కరించాలి. –శంకర్, నగరవాసి





బైపాస్ రోడ్డు పక్కన డ్రెయినేజీల్లో పేరుకుపోయిన వ్యర్థాలు



మారుతినగర్‌లో కంకరతేలిన రోడ్డు

శిఖం భూమిలోనే శివాలయం



మ్యాప్‌ను చూపిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన సర్వే నెంబర్ 239 శిఖం భూమిలోనే కాశీవిశ్వనాథ ఆలయం ఉందని, సర్వే నెంబర్ 235 భూమితో ఆలయానికి ఎలాంటి సంబంధం లేదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అశోక్, మన్నన్ అనే వ్యక్తులు సర్వే నెంబర్ 235లో ఉన్న తమ స్థలాన్ని ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీ సభ్యులు కబ్జా చేస్తున్నారని తప్పుడు ఆరోపణలతో పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆలయం ఎదుట గల ఖాళీ స్థలం కూడా సర్వే నెంబర్ 239 శిఖం భూమికి చెందినదేనని, రెవెన్యూ రికార్డులలో ఉందన్నారు. ఒకవేళ ఆలయం ముందర గల ఖాళీ స్థలం సర్వే నెంబర్ 235లో ఉందని రెవెన్యూ అధికారులు సర్వే ద్వారా ధృవీకరిస్తే సదరు పట్టాదారుకు ఆ స్థలాన్ని అప్పగించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. శిఖం ఇతరుల కబ్జాపాలు కాకుండా తాము కాపాడేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. శిఖం భూమిని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయకుండా రెవెన్యూ అధికారులు కృషి చేయాలని విన్నవిస్తున్నట్లు తెలిపారు. గతంలో రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఆలయ నిర్మాణ స్థలం మ్యాప్‌ను ప్రదర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు చెంచు రెడ్డి, బండి సత్యనారాయణ, బండి జ్ఞానేశ్వర్, రాజారాం, గంగాదాసు, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, గంగారెడ్డి, రాజేందర్, రాజశేఖర్, రాజేష్, భరత్, చాకి రాములు, ప్రసాద్, అబ్బులు, రాము, వేణు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు నిర్వహించాలి

సుభాష్‌నగర్: సీఎం రేవంత్‌రెడ్డికి బీసీల సంక్షేమంపై చిత్తశుద్ధి ఉండే వారి రిజర్వేషన్లు పెంచాలని, ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీ రిజర్వేషన్లు 20శాతం నుంచి 42 శాతానికి పెంచాలన్నారు. ఆరు గ్యారెంటీల తరహాలోనే ఈ హామీని కూడా విస్మరిస్తే బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కొత్తగా మరో 50 బీసీ కులాల కార్పొరేషన్లతోపాటు ప్రస్తుతమున్న 11 బీసీ ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని డిమాండ్‌చేశారు. బీసీలను కేవలం ఓటుబ్యాంకుగా చూస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, బీసీలకు న్యాయం జరగకుంటే అన్ని బీసీ కులాలను కలుపుకుని ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాన్ని చేపడుతామని ఆయన హెచ్చరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్‌అర్బన్: నగరంలో సోమవారం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా కర్కసిద్దు, జంగం రమేష్ గురుస్వామి వ్యవహరించారు. అధ్యక్షులుగా మూడ శ్రీనివాస్, శ్రీను, కార్యదర్శిగా మల్లిపెద్ది వంశీధర్, కోశాధికారిగా గంగోని మధు, వైస్ ప్రెసిడెంట్‌గా మక్తల్ మల్లేష్, జాయింట్ సెక్రెటరీగా గాజుల సాగర్, వలంటరీ కమాండర్‌గా రతన్ లాల్, పీఆర్వోగా శివ శంకర్ ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర జాతీయ కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ సుధాకర్, పోతుగంటి గంగాధర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా సీహెచ్ సుబ్రమణ్యం, చిక్కాల సుబ్రహ్మణ్యం, చిట్టాపూర్ గంగాధర్, పిస్కా నారాయణ, పోలకొండ సుభాష్, మచ్చర్ల లక్ష్మణ్‌లు ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు మూడా శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ.. మానవసేవే మాధవసేవ లక్ష్యంగా మరిన్ని సేవా కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తామని, తనని ఎన్నుకున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కోశాధికారి గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు సుధాకర్ మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అయ్యప్ప ఆలయ ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ గుప్తా, భక్తులు కోవూరు గుండయ్య గురుస్వామి పాల్గొన్నారు.



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు

రాష్ట్ర గోసంగి సంఘం...



నిజామాబాద్ నాగారం: నగరంలోని గోసంగి సంఘ భవనంలో సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర గోసంగి సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా బోధన్కు చెందిన గంధం రాజేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కొండపల్లి గంగాధర్, కళ్లెం సత్యం,ధర్మపురి, ప్రధానకార్యదర్శిగా సంకు పోచయ్య, కోశాధికారిగా వెంకట రమణ, సహాయకార్యదర్శులుగా కళ్లెం రాజేశ్వర్, కడమంచి హన్మాండ్లు, సాంస్కృతిక కార్యదర్శులుగా రాములు, కొలి శివకాంత్, కార్యనిర్వాహన కార్యదర్శిగా మల్లయ్య, పోశెట్టి, ముఖ్య సలహాదారులుగా గంధం బుద్దిరాజు, నిరగొండ బుచ్చన్న, సలహాదారులుగా పస్తం పరుశురాం, రాసరి పెంటన్న, విద్యానంద్, కార్యవర్గ సభ్యులుగా సదుల వీరేషం, ఇప్ప సుదర్శన్, కొదండం క్రాంతి, జాదు ధర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీ 57ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిరగొండ బుచ్చన్న, వివిధ జిల్లాల నాయకులు హాజరయ్యారు.

రైతు సమాచారం..

నేడు జీలుగ విత్తనాల పంపిణీ

డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్, డిచ్‌పల్లి ఖిల్లా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (ఘన్‌పూర్ గోదాం)ల ద్వారా మంగళవారం జీలుగ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి (ఏవో) రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ కొత్త పట్టా పాసుబుక్కు, ఆధార్ జిరాక్స్‌ను సొసైటీ వద్ద ఇచ్చి, వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీ పర్మిట్ పొంది, జీలుగ విత్తనాలు తీసుకోవాలని తెలిపారు. 30 కేజీల జీలుగ విత్తనాల బస్తాను సబ్సిడీపై రైతుకు రూ. 1,116కు అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల రైతులు రాంపూర్, డిచ్‌పల్లి ఖిల్లా సొసైటీలలో సంప్రదించి, జీలుగ విత్తనాలు పొందాలని ఆయన సూచించారు.

ఇందల్వాయి మండలంలో..

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి, ఇందల్వాయి సహకార సంఘాల పరిధిలోని రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను మంగళవారం సహకార సంఘ కార్యాలయాల్లో పంపిణీ చేయనున్నట్లు ఇన్‌చార్జి మండల వ్యవసాయ అధికారి రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందల్వాయిలో 333 బస్తాలు, నల్లవెల్లిలో 500 బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

నేడు పంటల సాగుపై అవగాహన..

డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి గ్రామ రైతు వేదికలో మంగళవారం రైతులకు విత్తన ఆవశ్యకత, నూతన వరి వంగడాలు, పంటల సాగులో మెళుకువలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుంచి శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఆసక్తిగల రైతులు ఉదయం 9 గంటలకు కార్యక్రమానికి హాజరుకావాలని తెలిపారు.

నేటి చిత్రం..



పూలాంగ్ నుంచి భారీ లోడ్‌తో వెళుతున్న లారీలు

అనుమతి లేకున్నా.. రాకపోకలు..

నిజామాబాద్ నగరంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎలాంటి భారీ వాహనాలకు అనుమతి లేదు. అయినా నగరంలో వినాయక్‌నగర్ నుంచి పూలాంగ్ మీదుగా పట్టపగలే భారీ లోడ్‌తో వాహనాలు ఇష్టారీతిన రాకపోకలు సాగిస్తున్నాయి. భారీ వాహనాలు తిరగడంతో నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇప్పటికైన ట్రాఫిక్ పోలీసులు భారీ వాహనాలను అనుమతించకుండ చూడాలని నగరవాసులు కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

మోదీతోనే 'విశ్వగురువుగా భారత్' సాధ్యం

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- వారణాసిలో ప్రధానికి మద్దతుగా ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి, ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 90వ డివిజన్ 271 బూత్‌లో ప్రచారం నిర్వహించామని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశమే కాకుండా ప్రపంచదేశాలు ముందుకుసాగాలని కోరుకుంటున్నాయన్నారు. భారతదేశాన్ని ప్రపంచదేశాల్లో విశ్వగురువుగా నిలబెట్టాలనే సంకల్పం మోదీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. మోదీ మూడోసారి అధికారంలోకి వస్తే, దేశం అన్ని రంగాల్లో ముందుకెళ్తుందన్నారు. దేశాన్నే తన కుటుంబ సభ్యులుగా భావించే మోదీగారికి మద్దతుగా మనమందరం నిలబడాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. తాను కూడా మోదీ గెలుపు కోసం పని చేయడం పూర్వజన్మ సుకృతం అని, వారణాసిలో ఉన్న తెలుగు వారు అందరూ మోదీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నాయకులు విక్రమ్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్, గజానంద్ జోషి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు నగరంలో విద్యుత్ అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు ఏడీఈ టౌన్–3 పి వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక నగర్ విద్యుత్ ఉప కేంద్రంలో ప్రస్తుతం ఉన్న 8.00 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ స్థాయిని 12.5 ఎంవీఏ పెంచడానికి మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. దీంతో నేడు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినాయక్‌నగర్, పూలాంగ్, గాయత్రినగర్, కోటగల్లి, జండాగల్లి, శ్రీనగర్ కాలనీ, షిర్డీసాయి కృపా నగర్, 100 ఫీట్ రోడ్డు, పద్మానగర్, హనుమాన్ నగర్, సాయి నగర్, చంద్ర నగర్, బడా బజార్, పాటిగల్లి, యాదగిరి బాగ్, బైపాస్ రోడ్డు, న్యాల్‌కల్‌రోడ్డు, ఓల్డ్ హౌసింగ్ బోర్డ్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు హెచ్‌సీఏ అధ్యక్షుడి రాక

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు మంగళవారం జిల్లాకు రానున్నారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల రోజులుగా గిరిరాజ్ కాలేజ్ మైదానంలో కొనసాగుతున్న క్రికెట్ శిక్షణశిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు.

26న బ్రాహ్మణ ప్రతిభ పురస్కారాలు

నిజామాబాద్‌అర్బన్: ఇంటర్, పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బ్రాహ్మణ విద్యార్థులకు ఈనెల 26న (ఆదివారం) ప్రతిభ పురస్కారాలు అందించనున్నట్లు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ కుమార్ దేశ్‌ముఖ్, రొట్టె సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు ఇంటర్–9, పదోతరగతి–18 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఆసక్తిగల విద్యార్థులు 9395354025 సంప్రదించాలని సూచించారు. ఆదివారం నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డు అఖిల భారతీయ భగవద్గీత కేంద్ర ప్రచార మండలి గీత భవనంలో పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. పేర్లు నమోదు చేసుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	94,000
22 క్యారెట్స్	68,635		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	35	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	100	130	గోబి గడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబి పువ్వు	30	50
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	25	50	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	80	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అపరిచితుడు (తెలుగు) - 1.30, 7.30
స్క్రీన్-2	ది గార్‌ఫీల్డ్ మూవీ (ఇంగ్లిష్) - 10.45, 4.30, 7.30, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 1.40, మిరల్ (తెలుగు) - 10.30
స్క్రీన్-3	అపరిచితుడు (తెలుగు) - 10.35, మిరల్ (తెలుగు) - 1.50, కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (తెలుగు) - 4.40, 10.30, బాక్ (తెలుగు)-7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కృష్ణమ్మ (తెలుగు) - 1.20, 7.25, కింగ్‌డమ్ ఆఫ్ ద ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్ (ఇంగ్లిష్) - 4.15, అపరిచితుడు - 10.20
స్క్రీన్-2	ది గార్‌ఫీల్డ్ మూవీ (ఇంగ్లిష్) - 12.00, 2.25, 4.50, 7.15, 9.40
స్క్రీన్-3	కర్తం భుక్తం (హిందీ) - 1.10, ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 4.05, శ్రీకాంత్ (హిందీ) - 7.00, 10.00
స్క్రీన్-4	నటరత్నాలు (తెలుగు) - 12.10, దర్శిని (తెలుగు) - 2.50, మిరల్ (తెలుగు) - 5.30, 10.30, అక్కడ వారు ఇక్కడ ఉన్నారు (తెలుగు) - 8.25

ఖరీఫ్ పనులు ప్రారంభం



నారుమడిలో వడ్లు చల్లుతున్న రైతు

సిరికొండ: మండలంలో ఖరీఫ్ సీజన్ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. నేలల్లో లాగుబడి కోసం కోళ్ల పేడ లాంటి సేంద్రియ ఎరువులను రైతులు చల్లారు. మరికొందరు పేడ కొరకు ఆవులను కట్టి వేయించారు. పచ్చి రొట్ట ఎరువు జీలుగను చల్లుకున్నారు. వరి పంటను సాగు చేయడానికి కావాల్సిన నారుమడులను సిద్ధం చేసుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో మొక్కజొన్నను విత్తారు. వరి పంటలో సన్న రకం విత్తనాలైన బీపీటీ 5204, దొడ్డు రకాలైన జేజీఎల్ 24423, 1010, మోక్ష 99, పీఆర్ 126, బినో11 లాంటి వాటిని సాగుకు ఎంచుకుంటున్నారు. ఈ నెలలో రెండు పెద్ద వర్షాలు కురవడంతో అన్నదాతలు పొలాలను దున్నుకొని సిద్ధం చేసుకుంటున్నారు.



రైతులు సిద్ధం చేసిన నారుమడి